ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేది: 20.04.2026 సమయం: 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. 198 కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టే కాళేశ్వర ఆలయ పునరాభివృద్ధి పనులకు, బస్టాండ్ నిర్మాణానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు.

2. బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జగిత్యాలలో ఏర్పాటు చేసిన ప్రజా ఆశీర్వాద సభలో మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖరరావు పాల్గొంటున్నారు.

3. యాదగిరిగుట్ట వద్ద 100 పడకల ఆసుపత్రి నిర్మాణానికి ఈరోజు ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య శంకుస్థాపన చేశారు.

4. బసవేశ్వరుని 897వ జయంతి ఉత్సవాన్ని తెలంగాణ వ్యాప్తంగా ఈరోజు ఘనంగా జరుపుకున్నారు.

**CM KALESWARAM:**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈరోజు మేడిగడ్డ ఆనకట్టను సందర్శించి, పునరుద్దరణ పనులపై అధికారులతో సమీక్షించారు. మంత్రులు శ్రీధర్ బాబు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, వివేక్ వెంకటస్వామి, జాతీయ డ్యామ్ సేఫ్టీ అథారిటీ ఛైర్మన్ ముఖ్యమంత్రి వెంట ఉన్నారు. తొలుత ముఖ్యమంత్రి కాళేశ్వరం లోని కాళేశ్వర ముక్తీశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. 198 కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టే

ఆలయ పునర్ అభివృద్ధి పనులు, కొత్త బస్టాండ్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. కాటారం మండలం నస్తూరిపల్లిలో జరిగే బహిరంగ సభలో ప్రసంగించి రైతుభరోసా రెండో విడత నిధులను విడుదల చేస్తారు.

**DESK**

**BANDI:**

కరీంనగర్ నగర పాలక సంస్థ పరిధిలో రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి చేస్తున్నట్లు కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు. అమృత్ రెండవ దశ కింద నగరపాలక సంస్థ పరిధిలో 5.82 కోట్ల నిధులతో చేపట్టే కొత్తపల్లి, రేకుర్తి, తీగలగుట్టపల్లి చెరువుల సుందరీకరణ, పునరుద్ధరణ పనులకు మేయర్ కొలగాని శ్రీనివాస్ తో కలిసి కేంద్ర మంత్రి  భూమి పూజ చేసారు. తీగలగుట్టపల్లి డివిజన్-2 లో కోటి 20 లక్షలతో మాలకుంట చెరువు సుందరీకరణ, అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం, 2 కోట్ల 86 లక్షలతో చేపట్టిన కొత్తపల్లి ఊర చెరువు సుందరీకరణ పనులను కూడా మంత్రి ప్రారంభించారు.

**పిటిసి, కరీనగర్**

**JAGTIAL:**

గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అనుమతులు లేకుండానే కొన్ని ప్రాజెక్టులను ప్రారంభించి మధ్యలో నిలిపివేసి రైతులకు తీవ్ర అన్యాయం చేశారని సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆరోపించారు. ధర్మపురి నియోజకవర్గంలోని పెండింగ్ సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసి చివరి ఆయకట్టు వరకు నీరు అందిస్తామని తెలిపారు. నీటిపారుదల శాఖ అధికారులతో కలిసి అక్కపల్లి ఎత్తిపోతల పథకాన్ని పరిశీలించిన అనంతరం మాట్లాడుతూ...

**బైట్ ... అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

**PTC, JGL**

**JUPALLY:**

పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఈరోజు హిమాయత్ నగర్ లోని పర్యాటక అభివృద్ధి సంస్థ కార్యాలయంలో పర్యాటక, పురావస్తు, బుద్ధవనం ప్రాజెక్టుల ప్రగతిపై సమీక్ష నిర్వహించారు. పర్యాటక అభివృద్ధి సంస్థ ఛైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, ఆ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వాణి ప్రసాద్, తదితర అధికారులు పాల్గొన్నారు. నిర్ణీత కాల వ్యవధిలో ప్రాజెక్టుల పనులు పూర్తి చేయడం, మౌలిక వసతుల కల్పన, మొదలైన అంశాలపై చర్చించారు.

**DESK**

**COMMITTEE:**

బీఆర్ఎస్ అధినేత కే. చంద్రశేఖర రావు ఆదేశంతో కాళేశ్వరం అంశంపై న్యాయవాదులతో చర్చించేందుకు హరీష్ రావు, వినోద్ కుమార్, వద్దిరాజు రవిచంద్రలతో కూడిన కమిటీ ఢిల్లీ వెళ్లింది. కాళేశ్వరం కమీషన్, శాసనసభ్యుల అనర్హత కేసుల విషయంలో న్యాయ పరమైన వ్యూహంపై ఈ బృందం సుప్రీంకోర్ట్ సీనియర్ న్యాయవాదులతో చర్చించింది. ఎల్లుండి తెలంగాణ హైకోర్టులో కమిషన్ పై వెలువడే తుది తీర్పును అనుసరించి తదుపరి చర్య చేపట్టే విషయంపై సమాలోచనలు జరిపారు.

**DESK**

**SABHA:**

బీఆర్ఎస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా ఆశీర్వాద సభ జగిత్యాల మిని స్టేడియంలో జరుగుతోంది. మాజీ ముఖ్యమంత్రి, పార్టీ అధినేత చంద్రశేఖరరావు మరికొద్ది సేపట్లో ఈ సభకు హాజరుకానున్నారు. జీవన్ రెడ్డి కాంగ్రెస్ ను వీడి బీఆర్ఎస్ లో చేరుతుండడం, గత ఏప్రిల్ తర్వాత చంద్రశేఖరరావు పాల్గొంటున్న మొట్టమొదటి బహిరంగ సభ కావడంతో ఈ సభకు ప్రాధాన్యం ఏర్పడింది. పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కే. తారక రామారావు, మాజీ మంత్రి హరీష్ రావు ఈ బహిరంగ సభకు విస్తృతమైన ఏర్పాట్లు చేశారు.

**DESK**

**BHONGIR:**

యాదగిరిగుట్ట వద్ద 100 పడకల ఆసుపత్రి నిర్మాణానికి ఈరోజు ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యుడు బీర్ల ఐలయ్య శంకుస్థాపన చేశారు. ఈ ఆసుపత్రి నిర్మాణానికి సుమారు 36 కోట్ల రూపాయలను ప్రభుత్వం కేటాయించినట్లు తెలిపారు. ఆధునిక వైద్య సదుపాయాలు అందుబాటులోకి రావడం వల్ల భక్తులు, స్థానిక ప్రజలకు మెరుగైన వైద్యం అందుతుందని ఆయన పేర్కొన్నారు.

**పిటిసి, యాదాద్రీ భువనగిరి**

**BASAVESWARA:**

బసవేశ్వరుని 893వ జయంతిని రాష్ట్ర వ్యాప్తంగా ఈరోజు ఘనంగా జరుపుకుంటున్నారు. హైదరాబాద్, రవీంద్రభారతిలో ప్రభుత్వం తరుపున హైదరాబాద్ లో నిర్వహించారు. మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి, తదితర ప్రముఖులు పాల్గొని బసవేశ్వరునికి నివాళులర్పించారు. శ్రీహరి ఈ సందర్భంగా ప్రసంగిస్తూ... బసవేశ్వరుడు సమానత్వం, సమాన న్యాయం, సౌభ్రాతృత్వాలను పెంపొందించేందుకు కృషి చేసిన సంస్కర్త అని అన్నారు. బసవేశ్వరుడు ప్రభోదించిన పనియే దైవం సమాజానికి గొప్ప స్ఫూర్తిని అందించిందని తెలిపారు.

**DESK**

**BRS-RIBUTES:**

బసవేశ్వర జయంతిని పురస్కరించుకుని BRS పార్టీ అధినేత చంద్రశేఖరరావు ఘనంగా నివాళులర్పించారు. బసవేశ్వరుడు గొప్ప మానవతావాది, దార్శనిక సంఘ సంస్కర్త అని అభివర్ణించారు. కుల, వర్గ, స్త్రీ, పురుష విబేధాలకు వ్యతిరేకంగా పోరాడిన యోధుడని కొనియాడారు.

**DESK**

**BJP-TELANGANA:**

ట్యాంక్ బండ్ వద్ద మహాత్మా బసవేశ్వరుని విగ్రహానికి బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు పుష్పాంజలి ఘటించి, వినమ్ర నివాళులర్పించాను. మహిళా సాధికారత, సామాజిక సమానత్వం, ప్రజాస్వామ్య విలువల కోసం శతాబ్దాల క్రితమే విశేష కృషి చేసిన గొప్ప దార్శనికుడు బసవేశ్వరుడు అని కొనియాడారు.

**DESK**

**KOTHAGUDEM:**

కొత్తగూడెం లోని కలెక్టర్ కార్యాలయ సముదాయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అంకిత్ పాల్గొని బసవేశ్వరునికి నివాళులర్పించారు. బసవేశ్వరుడు సమానత్వం, అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం సాగించిన కృషి ఎనలేనిదని, భావి తరాలకు ఆయన బోధనలు స్ఫూర్తిని కలిగిస్తాయని కలెక్టర్ అన్నారు.

**PTC, KGDM**

**KAMAREDDY:**

కామారెడ్డిలో జరిగిన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విక్టర్, మధుమోహన్ పాల్గొని బసవేశ్వరునికి నివాళులర్పించారు. 12వ శతాబ్దికి చెందిన సంస్కర్త బసవేశ్వరుడు ప్రబోధించిన ఉన్నత ఆదర్శాలు నేటికి అనుసరనీయమని పేర్కొన్నారు.

**PTC, KMR**

**ఆది శ్రీనివాస్**

నిరుపేదలకు స్వంత ఇంటి కల నెరవేర్చడమే ఇందిరమ్మ రాజ్యం లక్ష్యం అని ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా, వెంకటాంపల్లి, మర్రి పల్లి, చందుర్తి మండలం రామన్నపేట, గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించి లబ్ధిదారులకు నూతన వస్త్రాలను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...

బైట్ ... ఆది శ్రీనివాస్

పిటిసి, రాజన్న సిరిసిల్ల

**వనపర్తి జిల్లా**

ప్రజలు విపత్తులు, అగ్ని ప్రమాదాల నివారణ చర్యలు, గృహ, వంటగది భద్రతపై అవగాహన పెంచుకోవాలని వనపర్తి జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి ధర్మ అన్నారు. అగ్నిమాపక వారోత్సవాల ముగింపు కార్యక్రమంలో మాట్లాడుతూ...

సౌండ్ బైట్ : ధర్మ,వనపర్తి జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి

**పిటిసి, వనపర్తి**

**WHIP:**

బీఆర్ఎస్ లో అంతర్గాత విబేధాలు ఉన్నాయని, ఆ పార్టీ మునిగిపోయే పడవలా ఉందని భువనగిరి పార్లమెంట్ సభ్యుడు చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. జీవన్ రెడ్డి పార్టీలో చేరుతున్న సందర్భంలో హరీష్ రావు లేకపోవడం ఆ పార్టీ అగ్రనాయకుల్లో తీవ్రమైన విబేధాలను సూచిస్తున్నదని తెలిపారు.

**PTC, YB**

**PADDY:**

భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి వలిగొండ మండలంలోని పహిల్వాన్‌పురం, మాందాపురం, నాతాళ్ళగూడెం, అక్కంపల్లి, లింగరాజుపల్లి గ్రామాల్లో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రైతులకు గిట్టుబాటు ధర కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు.

**PTC, YB**

**PRAJAPALANA:**

ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక సంక్షేమ వారోత్సవంలో భాగంగా మెదక్ కలెక్టర్ ప్రతిమా సింగ్ కౌడిపల్లిలోని మైనారిటీ బాలికల వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడి పారిశుధ్యం, ఆహార నాణ్యత, విద్యార్థినుల కోసం ఏర్పాటు చేసిన సౌకర్యాలను పరిశీలించారు.

**PTC, MDK**



**<u>PM-SK:</u> Prime Minister Narendra Modi today held delegation level talks with President of South Korea Lee Jae Myung in New Delhi today. During the meeting, India and South Korea signed four MOUs in various fields including cooperation the field of sports and cultural and creative industries. It also includes MoU on Establishment of Industrial Cooperation Committee and in the field of Small and Medium Enterprises. The two countries exchanged a joint declaration on resuming the negotiations to upgrade the Comprehensive Economic Partnership agreement between India and South Korea and the Framework for India Korea Digital Bridge. Addressing the joint press briefing, Modi said that democratic values, market economy and respect for rule of law is in the DNA of both the countries. (BYTE-PM) President of South Korea Lee Jae Myung said that India has emerged as a leader in the Global South. He added that both nations will expand cooperation in Defence, AI, and Shipbuilding. NSD 13**

**<u>VP-SL:</u> Vice President CP Radhakrishnan continued his two day visit of Sri Lanka as he arrived in Nuwara Eliya this morning, where he received a grand traditional welcome from the local community. During his visit, the Vice President toured houses built under the Indian Housing Project, a flagship initiative aimed at improving living conditions for the Indian-origin Tamil community in Sri Lanka. He also interacted with members of the community, listening to their experiences and concerns firsthand. NSD 7**

**<u>WHIP:</u> Government Whip and Aleru MLA Birla Ilaiah laid the foundation stone for a 100-bed hospital at Yadagirigutta Temple City in Yadadri Bhuvanagiri district today. The government allocated approximately 36 crore for this project to provide modern medical facilities. This initiative aims to ensure better**

**healthcare access for both visiting devotees and the local community, significantly enhancing the infrastructure of the temple town. PTC/YB 6**

**<u>BHONGIR:</u> Bhongir MP Chamala Kiran Kumar Reddy claimed that internal strife has begun within BRS, describing it as a sinking ship. He noted that Harish Rao's absence during Jeevan Reddy's induction reveals deep divisions between top leaders. Reddy suggested that K. Kavitha might form a new party while questioning the motives behind Harish Rao's recent Delhi trip. He concluded that Jeevan Reddy's entry would ultimately damage BRS rather than strengthen it. DESK 6**



**<u>BANDI:</u> Union Minister of State for Home Affairs Bandi Sanjay Kumar emphasized that collective effort beyond party lines is essential for the uninterrupted development of Karimnagar. During his visit today, he laid the foundation stone for the rejuvenation of Kothapalli and Theegalaguttapalli lakes alongside Mayor Kolagani Srinivas and other officials. These lakes, along with Rekurthi, will be transformed into mini-tourism hubs using central funds from the AMRUT 2.0 scheme. While noting that main road constructions within the corporation are complete, the Minister shifted focus to repairing street-level roads and filling potholes across all neighborhoods. He inspected the lake sites to review the progress of works funded by the central government. Sanjay Kumar assured that modern infrastructure and recreational spaces will soon be available to residents, reaffirming his commitment to improving local living standards through strategic urban planning and central assistance. DESK 13**

**<u>COMMITTEE:</u> Under the direction of BRS President KCR, a three-member committee comprising Harish Rao, Vinod Kumar, and Vaddiraju Ravichandra traveled to Delhi for legal consultations. The delegation met with senior Supreme Court advocates to discuss their legal strategy regarding the Kaleshwaram Commission and the ongoing MLA defection cases. This visit precedes the Telangana High Court's final verdict on the commission scheduled for April 22. The committee is currently exploring options to approach the Supreme Court and determining the next steps to address the defection of party legislators through legal channels. DESK 9**

__PADDY:__ **Bhongir MLA Kumbham Anil Kumar Reddy inaugurated paddy procurement centers across several villages in Valigonda mandal, including Pahilwanpuram and Mandapuram, today. He reaffirmed the government's commitment to ensuring fair prices for farmers, highlighting a procurement target of 4.50 lakh metric tonnes and a bonus of ₹500 per quintal. The MLA instructed officials to provide all necessary facilities at the centers, ensuring swift procurement and timely payments to prevent any inconvenience to the farming community. PTC/YB 7**



__JUPALLY:__ **Tourism and Culture Minister Jupally Krishna Rao held a review meeting at the TGTDC office in Himayat Nagar to discuss the progress of ongoing tourism, archaeology, and Buddhavanam projects. Accompanied by TGTDC Chairman Patel Ramesh Reddy and Special CS Vani Prasad, the Minister evaluated development works with key officials. The session focused on accelerating project timelines and improving infrastructure, with contributions from MD Gauthami and Buddhavanam Special Officer Mallepalli Laxmaiah. DESK 7**

__BASAVESHWARA:__ **The 893rd birth anniversary of Mahatma Basaveshwara was celebrated grandly at Ravindra Bharathi, attended by Ministers Ponnam Prabhakar and Vakiti Srihari alongside other dignitaries. Paying humble tributes, Minister Srihari lauded the reformer for promoting equality, justice, and brotherhood. He emphasized that Basaveshwara's core philosophy, "Work is Worship," remains a powerful message, inspiring individuals to achieve growth and dignity through their own honest labor and dedication to society. DESK 7**

__BRS-TRIBUTES:__ **On the occasion of Basaveshwara Jayanti, BRS President K. Chandrashekar Rao paid rich tributes to the visionary social reformer and humanitarian. He recalled Basaveshwara's pioneering efforts in fighting against caste, class, and gender discrimination to establish social equality. KCR emphasized that working for the welfare of all sections of society remains the truest tribute to the philosopher’s legacy of justice and humane social relations in India. DESK 6**

**BJP-TELANGANA:** BJP Telangana State President N. Ramchander Rao paid floral tributes to social revolutionary Mahatma Basaveshwara at his statue on Tank Bund today. Extending greetings to the Lingayat community, Rao described Basaveshwara as a divine philosopher whose ideology transcends regions and castes. He emphasized that the reformer lives on in the hearts of millions, serving as a perennial source of inspiration for future generations through his profound life story and principles. DESK 7



**KOTHAGUDEM:** Lord Basaveshwara's birth anniversary was celebrated grandly at the Bhadradri Kothagudem IDOC office today. District Collector Ankit paid floral tributes, hailing Basaveshwara’s tireless efforts toward social equality and the upliftment of marginalized communities. He emphasized that the philosopher's teachings on justice and dignity remain an inspiration for future generations.PTC/BKGM 4

**KAMAREDDY:** Kamareddy Additional Collectors Victor and Madhu Mohan honored Mahatma Basaveshwara on his birth anniversary, praising his fight against social inequality and gender discrimination. They highlighted his philosophy that honest work is heaven, noting his legacy as a 12th-century reformer who promoted equality and truth through the spiritual assembly, Anubhava Mantapam. PTC/KMR4

**EARTHQUAKE;** A powerful 7.4-magnitude earthquake struck northern Japan's coast, triggering tsunami alerts. Waves reached nearly three feet at Iwate ports, prompting authorities to urge immediate evacuation to higher ground. While no damage was initially reported, Prime Minister Sanae Takaichi stated the government is currently assessing potential casualties and property destruction.NSD 5

**RAJANNA SIRCILLA:** Rajanna Sircilla District Collector Garima Agrawal, alongside Government Whip Adi Srinivas, launched a kitchen and sanitation

**drive at the Mustabad KGBV as part of the Welfare Week initiatives. The Collector announced that special officers have been appointed to monitor residential schools and hostels daily to ensure hygiene and food quality. She directed officials to undertake necessary repairs, organize skill development programs, and conduct parent-teacher meetings. Additionally, she highlighted the provision of freezers to maintain the nutritional value of perishables, emphasizing the government's commitment to fostering a healthy environment and high academic goals for students. PTC/RS 10**

**PRAJAPALANA: As part of the Welfare Week celebrations under the "99 Days of People's Governance" program, the Medak District Collector Pratima Singh conducted a surprise inspection of the Minority Girls' Hostel in Kowdipally. Accompanied by local officials, the Collector reviewed sanitation, food quality, and infrastructure. She directed staff to ensure hygienic, tasty meals and ordered immediate repairs to restroom facilities, emphasizing that providing a better environment and high educational standards for students is a collective responsibility. byte (telugu) PTC/MDK 8**



**JAGTIAL State Welfare Minister Adluri Laxman Kumar accused the previous BRS government of neglecting farmers by starting irrigation projects without proper permissions and leaving them incomplete. After inspecting the Akkapalli Lift Irrigation Scheme, he affirmed the government's commitment to providing water to every acre in Dharmapuri, focusing on projects like Rollavagu and Velgatur. The Minister noted that necessary forest clearances have been secured and reservoir works will begin soon. He plans to coordinate with Irrigation Minister Uttam Kumar Reddy to expedite all pending projects, prioritizing farmer welfare over the previous administration's mismanagement. (S/B) PTC/JAGTIAL9**

**CM-KALESHWARAM: Chief Minister Revanth Reddy arrived Kaleshwaram few hours ago to inspect the Medigadda Barrage and oversee ongoing restoration works following its previous structural damage. Accompanied by Ministers Uttam Kumar Reddy, Ponguleti Srinivas Reddy, and Ponnam Prabhakar, along with the NDSA Chairman, the Chief Minister also offered prayers at the Sri**

**Kaleshwara Mukteshwara Swamy Temple. During the visit, he laid the foundation stone for the temple's redevelopment project, valued at 198 crore, and initiated the construction of a new local bus station. The visit emphasized the government's dual focus on critical irrigation infrastructure safety and the development of spiritual and public amenities in the region, with several prominent leaders and officials in attendance. DESK 10**

**<u>SABHA:</u> The BRS party's prestigious 'Praja Ashirvada Sabha' has begun at the mini-stadium in Jagtial under the leadership of party chief K. Chandrashekar Rao. Marking KCR's first major public address since last April, the event is charged with enthusiasm as senior leader T. Jeevan Reddy and his followers officially join the party. Working President KTR and former Minister Harish Rao have overseen the extensive arrangements, which have turned the town pink with party banners and cutouts. BRS cadres are hopeful that this massive gathering will signal a triumphant resurgence for the party following recent electoral challenges. DESK 9**

| | | |
|---|---|---|
| **ALL INDIA RADIO : HYDERABAD** | | |
| **REGIONAL NEWS BULLETIN 20TH APRIL, 2026** | | |
| **MSV:BL** | **(Released at 17:08)** | **PAGE NO: 06** |

**<u>HEADLINES</u>**

**1. PM Modi Holds High-Level Delegation Talks with South Korean President Lee Jae Myung**

**2. CM Revanth Reddy Launches ₹198 Crore Temple Redevelopment and New Bus Station at Kaleshwaram**

**3. BRS 'Praja Ashirvada Sabha' Commences in Jagtial; Former CM KCR Set to Address Massive Gathering / BRS 'Praja Ashirvada Sabha' is about start in Jagtial; Former CM KCR Set to Address Massive Gathering.**

**4. Telangana Celebrates 893rd Basaveshwara Jayanti as Leaders Honor His Reformist Legacy**

**<u>ORDER</u>**

**- PM SK – CM KALESHWARAM - BANDI – JUPALLY – JAGTIAL- COMMITTEE -**

**<u>BREAK</u>**

**– SABHA – BRS TRIBUTES – BJP TELANGANA- BASAVESHWARA – KOTHAGUDEM - KAMAREDDY - PRAJAPALANA- RAJANNA SIRCILLA – WHIP – PADDY-BHONGIR - VP SL -EARTHQUAKE - OTHER ITEMS IF ANY…..**